RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 351 | శనివారం 4 ఏప్రిల్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## చెన్నై ప్లేయర్ సంజుపై ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు

ఐపీఎల్ 2026లో భాగంగా ఇవాళ(శుక్రవారం) మరో ఆసక్తికర పోరుకు తెరలేవనుంది. ఈ క్రమంలో భారత వరల్డ్ కప్ 2026 హీరో, చెన్నై ఆటగాడు సంజు శాంసన్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు వర్షం కురిపించారు.



## భారత్‌కు బదులు చైనా.. గమ్యాన్ని మార్చుకున్న ఆయిల్ ట్యాంకర్

ఇరాన్ ముడిచమురుతో భారత్‌కు రావాల్సిన ఒక ఆయిల్ ట్యాంకర్ తాజాగా తన గమ్యాన్ని మార్చుకున్నట్టు షిప్ ట్రాకింగ్ వెబ్‌సైట్ కెప్లెర్ పేర్కొంది. పింగ్ షున్ ట్యాంకర్ భారత్‌లోని వడినార్ నౌకాశ్రయానికి రావాల్సి ఉండగా ప్రస్తుతం నౌక తన గమ్యస్థానం చైనా అని చూపిస్తోందని తెలిపింది.



## గిరిజనులకు కాంగ్రెస్ చేసింది గుండు సున్నా: ఎమ్మెల్యే హరీశ్ రావు..

వార్త 2లో

గిరిజనులకు ఉన్న 6 శాతం రిజర్వేషన్‌ని 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుం దని సిద్దిపేట ఎమట్కెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘన తా ఆయనకే దక్కుతుందన్నారు. నారాయణపేట జిల్లా మ ద్దూరు మండలం బావోజీ జాతర(లోక్ మసంద్ మహారాజ్ జాతర)కు మాజీ మంత్రులు హరీశ్ రావు, శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.

## టెక్స్‌టైల్ ఉత్పత్తిలో తెలంగాణ

# నెంబర్ వన్

- అత్యుత్తమ వస్త్రాలను తయారు చేసిన గొప్ప చరిత్ర
- టెక్స్‌టైల్ కేవలం పరిశ్రమ కాదు.. జీవనాధారం
- టెక్స్‌టైల్స్ రంగంలో తెలంగాణ ముందంజ
- తమ విజన్ ‘తెలంగాణ రైజింగ్ 2047’
- ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2లో



టెక్స్‌టైల్ ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి( అన్నారు. హెచ్ఐసీసీలో ఏషియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో సీఎం మాట్లాడుతూ.. టెక్స్‌టైల్స్ రంగ ప్రముఖులందరికీ తెలంగాణ, హైదరాబాద్ స్వాగతం పలుకుతోందన్నారు. అత్యుత్తమ వస్త్రాలను తయారు చేసిన గొప్ప చరిత్ర భారతదేశానికి ఉందని తెలిపారు. శతాబ్దాలుగా కళలు, సంస్కృతి, సంప్రదాయాలు టెక్స్‌టైల్స్‌ను పరిపూర్ణంగా తీర్చిదిద్దాయని వివరించారు. తెలంగాణ డీఎన్ఏలోనే టెక్స్‌టైల్ ఉందన్నారు. నిజాం కాలంలో ప్రపంచం నలుమూలల నుంచి వ్యాపారులు హైదరాబాద్‌కు వచ్చి వస్త్రాలు, ముత్యాలు కొనుగోలు చేసేవారని తెలిపారు.



## పాత పేరు.. కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తా: కల్వకుంట్ల కవిత

తాను స్థాపించ బోయే పార్టీకి పాత పేరు.. కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. తమకు ప్రధాన శత్రువు అధికార కాంగ్రెస్ పార్టీనే అని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో విలేకర్లతో కల్వకుంట్ల కవిత ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. తమ పార్టీ ప్రొ. జయశంకర్ సిద్ధాంతాల ప్రకారమే నడుస్తుందన్నారు. తమ పార్టీకి బిహార్ సిద్ధాంతకర్త ఎవరూ లేరన్నారు.

## హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం..

## డ్రగ్స్ తీసుకుంటూ పట్టుపడిన సాఫ్ట్‌వేర్లు..

మహానగరంలో డ్రగ్స్ వినియోగం మరోసారి కలకలం రేపింది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధి కొండాపూర్ ‘క్వేక్ అరినా పబ్’పై టాస్క్ ఫోర్స్ ఈగల్ టీమ్, సైబరాబాద్ నార్కోటిక్స్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేశారు. అంతర్జాతీయ డీజే ‘బ్లాక్ కాఫీ’ ఈవెంట్ సందర్భంగా ప్రత్యేక పార్టీ నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు చేశారు.



## బీఆర్ఎస్‌లోకి జీవన్ రెడ్డి... త్వరలో కేటీఆర్ సమక్షంలో..!

మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు సమాచారం. త్వరలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలకు వెళ్లి జీవన్ రెడ్డిని ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 13న జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఆ రోజు మంచి ముహూర్తం ఉండటంతో గులాబీ కండువా కప్పుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నెల 6న అమెరికా నుంచి తిరిగి వచ్చిన వెంటనే కేటీఆర్.. జీవన్ రెడ్డిని కలిసి పార్టీలోకి ఆహ్వానించనున్నట్లు సమాచారం.

వార్త 2లో





## కల్తీ మామిడి పండ్లతో తస్మాత్ జాగ్రత్త!: సజ్జనార్

వేసవి సీజన్ ప్రారంభమైందంటే చాలు.. సీజనల్ ఫ్రూట్ మామిడికి ఎనలేని ఆదరణ లభిస్తుంది. పండ్లలో రారాజుగా ప్రసిద్ధి చెందిన మామిడిలో రుచి, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తినివ్వడమే కాకుండా జీర్ణక్రియనూ మెరుగుపరుస్తాయి.

## ఎండల నుంచి రిలీఫ్.. రానున్న మూడు రోజులు వర్షాలు

హైదరాబాద్: మండిపోతున్న ఎండల నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు వాతావరణ శాఖ శుభవార్త అందించింది. రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలో మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని చెప్పింది. ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో వర్షాలు పడతాయని.. రేపు (శనివారం) ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది.

# టెక్స్‌టైల్ ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్

## అత్యుత్తమ వస్త్రాలను తయారు చేసిన గొప్ప చరిత్ర

## టెక్స్‌టైల్ కేవలం పరిశ్రమ కాదని.. జీవనాధారం

## టెక్స్‌టైల్స్ రంగంలో తెలంగాణ ముందంజ

## తమ విజన్ 'తెలంగాణ రైజింగ్ 2047'

## ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

టెక్స్‌టైల్ ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి( అన్నారు. హెచ్ఐసీసీలో ఏషియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో సీఎం మాట్లాడుతూ.. టెక్స్‌టైల్స్ రంగ ప్రముఖులందరికీ తెలంగాణ, హైదరాబాద్ స్వాగతం పలుకుతోందన్నారు. అత్యుత్తమ వస్త్రాలను తయారు చేసిన గొప్ప చరిత్ర భారతదేశానికి ఉందని తెలిపారు. శతాబ్దాలుగా కళలు, సంస్కృతి, సంప్రదాయాలు టెక్స్‌టైల్స్‌ను పరిపూర్ణంగా తీర్చిదిద్దాయని వివరించారు. తెలంగాణ డీఎన్ఏలోనే టెక్స్‌టైల్ ఉందన్నారు. నిజాం కాలంలో ప్రపంచం నలుమూలల నుంచి



వ్యాపారులు హైదరాబాద్‌కు వచ్చి వస్త్రాలు, ముత్యాలు కొనుగోలు చేసేవారని తెలిపారు. టెక్స్‌టైల్ కేవలం పరిశ్రమ కాదని.. జీవనాధారమని చెప్పారు. టెక్స్‌టైల్స్ రంగంలో తెలంగాణ ముందంజలో ఉండటానికి చారిత్రక కారణాలు ఉన్నాయని వెల్లడించారు. డీప్‌టెక్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యాన్యుఫ్యాక్చరింగ్, ఎనర్జీ ఇలా అనేక రంగాల్లో తెలంగాణ ముందంజలో ఉందని సీఎం తెలిపారు. తమ విజన్ 'తెలంగాణ రైజింగ్ 2047' మరోసారి స్పష్టం చేశారు. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేశామన్నారు సీఎం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా మారడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాలో టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారిందని తెలిపారు. ఇటీవల నెట్‌ఫ్లిక్స్ ఇలైన్ స్టూడియోలను ఇక్కడ ప్రారంభించిందన్నారు. టాలీవుడ్, బాలీవుడ్ ఇప్పటికే హైదరాబాద్‌ను తమ కేంద్రంగా ఉపయోగిస్తున్నాయని.. ఇప్పుడు హాలీవుడ్ కూడా చేరిందని అన్నారు. చిత్ర పరిశ్రమను తెలంగాణలో ప్రోత్సహిస్తామని వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణే తమ తొలి ప్రాధాన్యం అని సీఎం పేర్కొన్నారు. గ్రీన్ టెక్స్‌టైల్స్ హబ్‌లను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రపంచంలోని ప్రతి దేశంలో తెలంగాణలో తయారైన దుస్తులు ధరించేలా చేయడమే తమ లక్ష్యమన్నారు. తెలంగాణ రైజింగ్ ప్రయాణంలో భాగస్వాములు కావాలని పెట్టుబడిదారులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఏషియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# గిరిజనులకు కాంగ్రెస్ చేసింది గుండు సున్నా: ఎమ్మెల్యే హరీశ్ రావు..

నారాయణపేట జిల్లా: అన్వేషనేత్రం ప్రతినిధి

గిరిజనులకు ఉన్న 6 శాతం రిజర్వేషన్‌ని 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని సిద్దిపేట ఎమట?మ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనతా ఆయనకే దక్కుతుందన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం బావోజీ జాతర(లోక్ మసంద్ మహారాజ్ జాతర)కు మాజీ మంత్రులు హరీశ్ రావు, శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..'లోక్ మసంద్ మహారాజ్ జాతరకు రావడం సంతోషంగా ఉంది. ఈ ప్రాంతానికి రూ.8 కోట్లతో బ్రిడ్జి వేయించింది మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి. ఈ దేవాలయ అభివృద్ధికి, గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ ఎంతో చేశారు. మా తండాలో మా రాజ్యం అంటే ఎవ్వరూ పట్టించుకోలేదు. తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌ది. అన్ని రంగాల్లో కేసీఆర్ వారికి రిజర్వేషన్లు తెచ్చారు. గిరిజనులకు ఇప్పుడు కాంగ్రెస్ చేసింది గుండు సున్నా. ఎస్సీ, ఎస్టీలకు డిక్లరేషన్ ఇచ్చి వారు చేసిందేమీ లేదు. రూ.2,730 కోట్లు ఎస్టీలకు బడ్జెట్‌లో పెట్టి కేవలం రూ.50 కోట్లే ఖర్చు చేశారు.గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.. ఒక్కరికీ ఇవ్వలేదు. పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యకు దూరం చేస్తున్నారు. మా లంబాడీలను దగా చేశారు. సీఎం రేవంత్, ఆయన మనుమడు ఫుట్ బాల్ ఆడేందుకు డబ్బులు ఉంటాయి కానీ ఎస్టీలకు ఇచ్చేందుకు లేవా?. లగచర్లలో లంబాడీల భూములు గుంజుకుని సీఎం రేవంత్ రెడ్డి వారిని జైలులో పెట్టారు. ఇక్కడ చేసింది చాలదని కేరళకు పోయి గొప్పలు చెబుతున్నారు. ఇంట్లో ఈగల మోత అంటే కేరళపోయి పల్లకీల మోత అన్నట్లు ఉంది. కొడంగల్ నియోజకవర్గంలో ఏ గ్రామంలో రుణమాఫీ వంద శాతం జరిగిందో రేవంత్ చూపించాలి నేను కొడంగల్ వచ్చినా గ్రామసభల్లో మీ నాయకులను జనం నిలదీస్తున్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని నిర్లక్ష్యం చేశారు. ప్యాకేజ్-3లో కొంత పని మాత్రమే మిగిలి ఉంది. త్వరగా ఆ పని పూర్తి చేస్తే కేసీఆర్‌కు పేరొస్తుందని చేయలేదు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని పూర్తిస్థాయిలో చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. మీ నిర్లక్ష్యం వల్ల పాలమూరు ప్రజలకు అన్యాయం జరిగింది' అని అన్నారు.

# చెన్నై ప్లేయర్ సంజుపై ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు

స్పోర్ట్స్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఐపీఎల్ 2026లో భాగంగా ఇవాళ(శుక్రవారం) మరో ఆసక్తికర పోరుకు తెరలేవనుంది. ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్( ), పటిష్ఠమైన పంజాబ్ కింగ్స్( జట్లు తలపడనున్నాయి. తొలి మ్యాచ్‌లో ఓడిన సీఎస్కే.. ఈసారి తన హోం గ్రౌండ్ చెపాక్‌లో బోణీ కొట్టాలని పట్టుదలగా ఉంది. ఈ క్రమంలో భారత వరల్డ్ కప్ 2026 హీరో, చెన్నై ఆటగాడు సంజు శాంసన్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు వర్షం కురిపించారు. సంజు శాంసన్ లాగా బీజేపీ నేతలు పని చేయాలని అన్నారు.ఇవాళ(శుక్రవారం) కేరళం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత వరల్డ్ కప్ హీరో సంజు శాంసన్ పేరును ప్రస్తావించారు. టీ20 వరల్డ్ కప్ 2026 నాకౌట్‌లో సంజు శాంసన్ చెలరేగి ఆడాడని గుర్తు చేశారు. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు అతడిలో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం మరింత బలపడ్డాయని తెలిపారు. జట్టుకు అతని అవసరం ఎక్కువగా ఉన్నప్పుడు, అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచాడని, ఇదే ఒక నిజమైన ఆటగాడి గుర్తింపు అని అన్నారు. ప్రతి క్రీడాకారుడికి ఈ లక్షణాలు ఉండాలని.. అప్పుడే విజయం మన ముంగిటకు వస్తుందని ఆయన తెలిపారు.భారత జట్టుకు అవసరమైనప్పుడల్లా గొప్ప ఆటగాడు రాణిస్తాడని, టీ20 ప్రపంచ కప్2026 సమయంలో సంజు కూడా అలాగే వ్యవహరించడానికి వెల్లడించారు. కేరళం అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్ రోజున కూడా బీజేపీ కార్యకర్తలు ప్రతి ఇంటిని చేరుకోవాలని దిశా నిర్దేశం చేశారు. మీ అంకితభావం అత్యంత ముఖ్యమని, విజయం కోసం కష్టపడి పని చేయాలని కోరారు. సంజు తరహాలోనే పనిచేసి, పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. దీంతో సంజుపై ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి.

# బీఆర్ఎస్‌లోకి జీవన్ రెడ్డి... త్వరలో కేటీఆర్ సమక్షంలో..!

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు సమాచారం. త్వరలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలకు వెళ్లి జీవన్ రెడ్డిని ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 13న జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఆ రోజు మంచి ముహూర్తం ఉండటంతో గులాబీ కండువా కప్పుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నెల 6న అమెరికా నుంచి తిరిగి వచ్చిన వెంటనే కేటీఆర్.. జీవన్ రెడ్డిని కలిసి పార్టీలోకి ఆహ్వానించనున్నట్లు సమాచారం.జగిత్యాల నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌ను బలోపేతం చేసేందుకు జీవన్ రెడ్డిని పార్టీలోకి తీసుకోవాలని కేటీఆర్ భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి, క్రియాశీల సభ్యత్వానికి జీవన్ రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసిన ఆయన.. నిత్యం జనంలోనే ఉంటూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జగిత్యాల ప్రాంతంలో బలమైన నేతగా ఉన్న జీవన్ రెడ్డి.. గులాబీ పార్టీలో చేరితే స్థానికంగా బీఆర్ఎస్‌కు మంచి ప్రయోజనం కలుగుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# కల్తీ మామిడి పండ్లతో తస్మాత్ జాగ్రత్త!: సజ్జనార్

ఇంటర్నెట్ డెస్క్:

వేసవి సీజన్ ప్రారంభమైందంటే చాలు.. సీజనల్ ఫ్రూట్ మామిడికి ఎనలేని ఆదరణ లభిస్తుంది. పండ్లలో రారాజుగా ప్రసిద్ధి చెందిన మామిడిలో రుచి, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తినివ్వడమే కాకుండా జీర్ణక్రియనూ మెరుగుపరుస్తాయి. అయితే.. ఇదే అదనుగా కొందరు వ్యక్తులు కల్తీ మామిడి విక్రయాలకు పాల్పడటం ఆందోళనకు గురిచేసే విషయం. మామిడి పండ్లను రసాయనాలతో(కాల్షియం కార్బైడ్) కృత్రిమంగా పండించి విక్రయిస్తున్న వ్యాపారుల పట్ల జాగ్రత్త అవసరం. ఈ కల్తీ పండ్ల వల్ల ఆరోగ్య సమస్యలు రావడమే కాకుండా క్యాన్సర్ ముప్పు పొంచి ఉంటుందంటున్నారు నిపుణులు. ఈ విషయమై హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ.సజ్జనార్ ఎక్స్ వేదికగా స్పందించారు. వేసవి కాలం రాకతో పండ్లలో రారాజు మామిడి మార్కెట్‌లో సందడి చేస్తోందని సజ్జనార్ అన్నారు. అయితే.. నోరూరించే ఈ ఫలాల మాటున ప్రాణాంతకమైన విషకోరలు దాగున్నాయన్న నిజాన్ని ప్రజల మరవకూడదని హెచ్చరిస్తూ.. 'కల్తీ మామిడి పండ్లతో తస్మాత్ జాగ్రత్త!' అని ఎక్స్ వేదికగా వివరించారు. మార్కెట్లలో ఎక్కడైనా కల్తీ మామిడి పండ్లను విక్రయించినా, ఆ సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100కి గానీ, హెచ్-ఫాస్ట్ ఫోన్ నంబర్ 8712661212కు కాల్ చేయాలని సూచించారు సజ్జనార్.

# భారత్‌కు బదులు చైనా.. గమ్యాన్ని మార్చుకున్న ఆయిల్ ట్యాంకర్

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఇరాన్ ముడిచమురుతో భారత్‌కు రావాల్సిన ఒక ఆయిల్ ట్యాంకర్ తాజాగా తన గమ్యాన్ని మార్చుకున్నట్టు షిప్ ట్రాకింగ్ వెబ్‌సైట్ కెప్లెర్ పేర్కొంది. పింగ్ షున్ ట్యాంకర్ భారత్‌లోని వడినార్ నౌకాశ్రయానికి రావాల్సి ఉండగా ప్రస్తుతం నౌక తన గమ్యస్థానం చైనా అని చూపిస్తోందని తెలిపింది. నౌకలోని ట్రాన్స్‌పాండర్ ఈ మేరకు సంకేతాలిచ్చిందని పేర్కొంది. చైనాలోని డోగియింగ్‌కు ఆయిల్ ట్యాంకర్ వెళుతున్నట్టు కెప్లెర్ వెల్లడించింది. కెప్లెర్ ప్రకారం, పింగ్ షున్‌లో దాదాపు ఆరు లక్షల బ్యారెళ్ల ముడి చమురు ఉంది. మార్చి 4న ఈ ట్యాంకర్ ఖార్గ్ ద్వీపం నుంచి ముడి చమురుతో బయలుదేరింది. ఏప్రిల్ 4న వడినార్‌కు చేరుకోనున్నట్టు అప్పట్లో తెలిపింది. ఇంతలో నౌక తన గమ్యస్థానాన్ని మార్చుకోవడం వెనకున్న కారణం మాత్రం ఇంకా తెలియరాలేదు. గల్ఫ్ ఉద్రిక్తతలతో ముడి చమురు ధరలు ఆకాశాన్నంటడంతో యూఎస్ ఇటీవల ఇరాన్ ముడి చమురుపై ఆంక్షలను తాత్కాలికంగా ఎత్తివేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 19 వరకూ ఈ సడలింపు ఉంటుందని పేర్కొంది. దీని ప్రకారం, మార్గమధ్యంలో ఉన్న ఇరాన్ ముడిచమురును ఎవరైనా కొనుగోలు చేయొచ్చు.2018లో ఇరాన్ ముడి చమురుపై యూఎస్ ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఆ తరువాత కొన్ని దేశాలకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపును ఇచ్చింది. ఆంక్షలకు మునుపు భారత్‌కు రోజుకు సగటున సుమారు 5 లక్షల బ్యారెళ్ల మేర ముడి చమురు దిగుమతి అయ్యేది. 2019 మే నెల తరువాత భారత్‌కు ఇరాన్ ముడి చమురు దిగుమతులు నిలిచిపోయాయి.

# పాత పేరు.. కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తా: కల్వకుంట్ల కవిత

హైదరాబాద్,


తాను స్థాపించ బోయే పార్టీకి పాత పేరు.. కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. తమకు ప్రధాన శత్రువు అధికార కాంగ్రెస్ పార్టీనే అని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో విలేకర్లతో కల్వకుంట్ల కవిత ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. తమ పార్టీ ప్రొ. జయశంకర్ సిద్ధాంతాల ప్రకారమే నడుస్తుందన్నారు. తమ పార్టీకి బిహార్ సిద్ధాంతకర్త ఎవరూ లేరన్నారు. బీఆర్ఎస్ ప్రస్తుతం



నిద్రావస్థలో ఉందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరు ఖాళీగా ఉందని.. దానిని ఎవరైనా వాడుకోవచ్చునని చెప్పారు. పార్టీ రిజిస్ట్రేషన్ కోసం ప్రత్యేకంగా ఒక టీమ్ పని చేస్తోందన్నారు. పార్టీ ఆవిర్భావం రోజు.. అమరవీరుల స్తూపం వద్దకు వెళ్తామని పేర్కొన్నారు. గుంపు మేస్త్రీ గుంట నక్కలు దోస్తులంటూ సీఎం రేవంత్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుపై కవిత పరోక్ష విమర్శలు చేశారు.సిద్ధిపేట అసెంబ్లీ నియోజకవర్గం మహిళా రిజర్వేషన్‌గా చేస్తే.. ఆ స్థానం నుంచి ఎన్నికల బరిలో దిగుతానన్నారు. గజ్వేల్ మహిళా రిజర్వేషన్ వచ్చినా పోటీ చేసే అంశాన్ని ఆలోచిస్తానని తెలిపారు. సీఎం రేవంత్.. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేసి ఆ పార్టీని ఓడించారని.. అలాగే ప్రస్తుతం కేరళలో ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీని ఓడిస్తారని వ్యంగ్యంగా అన్నారు. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ అంటున్నారని.. కానీ అసలు సిటీని చంపకుంటే చాలని కవిత చరకలంటించారు.

# అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం ప్రజా విజయం: చంద్రబాబు

అమరావతి: దేశంలో అన్ని పార్టిలది ఒక దారైతే.. వైసిపి మరో దారని, అమరావతి బిల్లుకు వైసిపి మినహా అన్ని పార్టీలు మద్దతిచ్చారని ఎపి సిఎం చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఉండవల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైసిపి మాత్రం రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకోకుండా వ్యవహరించిందని, వైసిపి నేతలు, ఎపికి, ప్రజలకు ద్రోహం చేశారని, ఎపి నాశనమైనా పర్వాలేదని వైసిపి పట్టుదలతో ముందుకెళ్లిందని విమర్శించారు. అమరావతిని నాశనం చేయాలని వైసిపి చూస్తే.. తాము శాసనం చేశామని అన్నారు. అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం ప్రజా విజయమని కొనియాడారు. అమరావతికి చట్టబద్దత బిల్లు ఆమోదించినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి, అమిత్ షాకు ధన్యవాదాలు తెలియజేశారు.




సైద్ధాంతిక విభేదాలు ఉన్న పార్టీలు కూడా బిల్లు ఆమోదించిందని, రాజధాని లేకుండా ఎపిని విభజించారని, రెండు రాష్ట్రాల ప్రజలకు న్యాయం చేసి విభజన చేయాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. పరిపాలన చేసేందుకు ఎక్కడ కూర్చోవాలో తెలియని పరిస్థితని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ముంపు మండలాలను ఎపిలో విలీనం చేయించానని, తన అనుభవంతో తెలంగాణలోని ఏడు మండలాలను విలీనం చేయించానని చంద్రబాబు అన్నారు. పోలవరం ముంపు మండలాలను ఎపిలో కలిపితేనే ప్రమాణం చేస్తానని చెప్పానని, విజయవాడకు వచ్చినప్పుడు ఇరిగేషన్ ఎస్ఇ కార్యాలయమే తన క్యాంపు ఆఫీసని పేర్కొన్నారు. విడిపోయిన ఎపికి రాజధానిని నిర్మించుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని, దేశ ప్రయోజనాల కోసం అమరావతికి రాజధానిగా ఉండాలని చాలా పార్టీలు ఆలోచించాయని, తెలంగాణకు తాను వ్యతిరేకం కాదని చంద్రబాబు స్పష్టం చేశారు.


# హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం.. డ్రగ్స్ తీసుకుంటూ పట్టుపడిన సాఫ్ట్‌వేర్లు..

హైదరాబాద్: మహానగరంలో డ్రగ్స్ వినియోగం మరోసారి కలకలం రేపింది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధి కొండాపూర్ 'క్వేక్ అరినా పబ్'పై టాస్క్ ఫోర్స్ ఈగల్ టీమ్, సైబరాబాద్ నార్కోటిక్స్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేశారు. అంతర్జాతీయ డీజే 'బ్లాక్ కాఫీ' ఈవెంట్ సందర్భంగా ప్రత్యేక పార్టీ నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు చేశారు. డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు వచ్చిన ముందస్తు సమాచారం ఆధారంగా ఆరు ప్రత్యేక బృందాలతో సోదాలు చేసినట్లు ఈగట్ టీమ్ అధికారులు తెలిపారు.పార్టీకి హాజరైన 64 మందికి పరీక్షలు నిర్వహించగా.. వారిలో 8 మందికి డ్రగ్స్ పాజిటివ్ వచ్చిందన్నారు. నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు ఈగల్ టీమ్ అధికారులు వెల్లడించారు. దాడుల అనంతరం అందరికీ ఏబాన్(టాదీూచీచీ) డ్రగ్ పరీక్ష కిట్లను ఉపయోగించి పరీక్షలు చేసినట్లు తెలిపారు. నిందితుల్లో నలుగురు గంజాయి, బెంజోడియాజెపైన్ వాడినట్లు తేలింది. అలాగే మరో నలుగురు గంజాయి, మెథాంఫేటమిన్ తీసుకున్నట్లు నిర్ధారణ అయ్యింది. దీంతో 8 మందిని అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ నిమిత్తం సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించినట్లు వెల్లడించారు. వారిపై గచ్చిబౌలి పోలీసులు ఎన్‌డీపీఎస్- 1985 సెక్షన్ 8(సి), 27(ఎ), 27(బి)ల కింద కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.డ్రగ్స్ తీసుకున్న వారిలో వ్యాపారస్తులు, సాఫ్ట్‌వేర్లు, కాంట్రాక్టర్లు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# పిపిపి మెడికల్ కాలేజీలు - ప్రమాదకర విధానం



రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వైద్య రంగంలో ప్రమాదకర ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య (పిపిపి) విధానానికి తెర లేపింది. గత వైసిపి ప్రభుత్వంలో మంజూరయిన 10 ప్రభుత్వ వైద్య కళాశాలలు వీటికి అనుబంధంగా ఏర్పడే ఆసుపత్రులను ప్రవేట్ సంస్థల ఆధీనంలోకి తీసుకురావాలని నిర్ణయించింది. గత ప్రభుత్వం మీద విమర్శలు గుప్పిస్తూ ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థను ప్రైవేట్ శక్తుల చేతుల్లో పెట్టబోతున్నది. వైసిపి ప్రభుత్వ కాలంలో మంజూరైన 17 వైద్య కళాశాలల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పిపిపి పద్ధతిలో రూ.8548 కోట్ల నిధులు ఆమోదించగా కేవలం నాలుగేళ్లలో రూ.2225 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి ఐదు కళాశాలలనే అరకొరగా పూర్తి చేసిందని చంద్రబాబు ప్రభుత్వం విమర్శిస్తున్నది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కూటమి ప్రభుత్వం పిపిపి విధానాన్ని వైద్య రంగంలో అమలుకు పూనుకుందని చెబుతూనే ఈ విధానం ఎంతో గొప్పదని, ప్రజలకు చాలా మేలు కలుగుతుందని ప్రచారం చేస్తున్నది. పైపెచ్చు పిపిపి అంటే ప్రైవేటీకరణ కాదని కొత్తగా నిర్మిస్తున్న వైద్య కళాశాలలు, ఆసుపత్రులు అన్నీ ప్రభుత్వ అజమాయిషీలోనే ఉంటాయని, కావాలనే ప్రతిపక్ష పార్టీలు బురద జల్లుతున్నాయని ప్రజలను నమ్మించటానికి ప్రయత్నం చేస్తున్నది. పిపిపి విధానాన్ని రాష్ట్రంలో ప్రజలు, అన్ని పక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. నిరసనలు, ఆందోళనలు సాగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాల్సింది పోయి చాలా దౌర్జన్య పూరితంగా వ్యవహరిస్తున్నది. దేశంలో జాతీయ రహదారులన్నీ పిపిపి పద్ధతిలో ఉన్నాయని, అవి ప్రైవేటు వారి చేతుల్లోకి వెళ్ళలేదు కదా అని ముఖ్యమంత్రి ఏకంగా అడ్డగోలు వాదనలు చేస్తున్నారు. మొత్తం 10 వైద్య కళాశాలలను పిపిపి పద్ధతిలో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టటానికి రాష్ట్ర కూటమి ప్రభుత్వం వేగంగా చర్యలు ప్రారంభించింది. ఒక్కో మెడికల్ కాలేజీలో 150 ఎంబిబిఎస్, 24 పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్ల ప్రాతిపదికన, 625 పడకల సామర్థ్యంగల ఆసుపత్రి నిర్మాణంతో మొదటి దశగా మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, ఆదోని వైద్య కళాశాలలను పిపిపి పద్ధతిలో ఇవ్వటానికి ప్రైవేటు సంస్థలను ఆహ్వానిస్తూ టెండర్ల ప్రకటన కూడా ప్రభుత్వం విడుదల చేసింది. పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం వైద్య కళాశాలలకు రెండో దశలో టెండర్లను పిలవడానికి ప్రయత్నం చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించింది. టెండర్లలో పేర్కొన్న ఒప్పంద పత్రాన్ని పరిశీలిస్తే పిపిపి విధానం ఎంత ప్రమాదకరమో, ప్రజావనరులను ఈ ప్రభుత్వం తమకు కావలసిన వారికి ఎలా ధారాదత్తం చేస్తున్నదో అర్థమౌతుంది. ఒప్పంద పత్రంలో ప్రతిపాదిత అంశాలు 1. ఒప్పంద కాలపరిమితి 66 ఏళ్లు 2. ఏడాదికి ఎకరానికి లీజు కింద రూ.100 చొప్పున కాంట్రాక్టర్ ప్రభుత్వానికి చెల్లించాలి. 3. మొత్తం 625 పడకలలో 70 శాతం ఆరోగ్యశ్రీ కార్డు కలిగి ఉన్న వారికి కేటాయించాలి. వీరికి సెలెక్ట్ పేషంట్స్ అని పేరు పెట్టారు. 4. మిగిలిన 30 శాతం బెడ్ లను కమర్షియల్‌గా వినియోగించుకొని కార్పొరేట్ ఫీజులు వసూలు చేసుకోవచ్చు. 5. ఒప్పందం అయిన ఒక ఏడాది కాలంలో 100 ఎంబిబిఎస్ సీట్లతో కాలేజీని ప్రారంభించాలి. 6. మెడికల్ కాలేజీకి అనుబంధంగా ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యే వరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఐదేళ్ల వరకు లేదా ఆసుపత్రి నిర్మాణం అయిన తరువాత జాతీయ మెడికల్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం 80 శాతం పడకలు పేషెంట్లతో నిండేదాకా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ప్రైవేట్ సంస్థ ఆధీనంలో ఉంటుంది. 7. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేట్ సంస్థకు ఇస్తూ ప్రభుత్వం ఒప్పందం చేస్తుంది. 8. సెలెక్ట్ పేషెంట్స్ కేటగిరీలో ఆసుపత్రిలో చేరి (ఇన్ పేషెంట్‌గా) వైద్యం లేదా శస్త్ర చికిత్సలు చేసుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ లేదా సిజిహెచ్ లేదా ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన (పిఎంజెఎవై) రేట్లు ప్రకారం కాంట్రాక్టర్లకు ఫీజులు చెల్లిస్తుంది. 9. ప్రతి మూడేళ్లకు ఒకసారి డయాగ్నిస్టిక్ చార్జీల రేట్లు, ఏడేళ్లకోసారి మిగిలిన అన్ని రకాల వైద్య, శస్త్ర చికిత్సల చార్జీలు పెంచుతుంది. 10. ఆరోగ్యశ్రీ కార్డ్ ఉన్న వారికి మాత్రమే ఉచితంగా వైద్యం చేయబడుతుంది. ఈ కేటగిరీలో పేషెంట్లకు శస్త్ర చికిత్సలు చేయాలంటే ముందుగా ప్రభుత్వం అనుమతి మంజూరు చేయాలి. 11. రక్త పరీక్షలు, పాథాలజీ, రేడియోలజీ వంటి పరీక్షలకు చార్జీలు చెల్లించాలి. 12. ఔట్ పేషెంట్ (ఓ.పి) లకు మాత్రమే ఉచితంగా వైద్యం చేస్తారు. 13. జనరిక్ మందులు మాత్రమే ఉచితంగా ఇవ్వాలి. 14. మెడికల్ కాలేజీతో పాటు నర్సింగ్, పారా మెడికల్, ఇతర అనేక రకాల మెడికల్ ట్రైనింగ్ కాలేజీలు కాంట్రాక్టర్ నెలకొల్పుకోవచ్చు. 15. మెడికల్ సీట్ల ఫీజులు ప్రభుత్వం నిర్ణయిస్తుంది. ఈ విధానంతో ప్రభుత్వం అందరికీ ఉచిత వైద్యం అందించాలనే బాధ్యత నుండి వైదొలుగుతున్నది. ప్రస్తుతం ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులు అందిస్తున్న సేవలకు భిన్నంగా ఇవి ఉంటాయి. ప్రభుత్వ వైద్య సేవలు పొందటానికి మొదటిసారిగా ప్రభుత్వం ప్రజలను రెండు రకాలుగా విభజిస్తున్నది. ఆరోగ్యశ్రీ కార్డ్ ఉంటేనే ఉచితంగా పరీక్షలు, శస్త్ర చికిత్సలు, బెడ్ లేదా ఇన్ పేషెంట్ వైద్యం కోసం చేర్చుకుంటారు. ఒకవేళ పేదవాళ్ళయి ఆరోగ్యశ్రీ కార్డు లేక పోతే వారికి ఉచితంగా వైద్యం చేయరు. ప్రభుత్వం సకాలంలో వైద్య బిల్లులు కాంట్రాక్టర్‌కి చెల్లించకపోతే కాంట్రాక్టర్ ఉచిత వైద్యాన్ని నిలిపి వేయొచ్చు. ప్రభుత్వం ఆరోగ్యశ్రీ వైద్య బిల్లులు చెల్లించటం లేదని ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటళ్లు తరచూ ఆరోగ్యశ్రీ కింద వైద్య సేవలు నిలిపివేస్తున్న విషయం తెలిసిందే. ప్రమాదానికి గురై చావు బతుకుల్లో ఉన్న వ్యక్తికి ఎమర్జెన్సీగా వైద్యం చేయరు. ప్రభుత్వం నుండి ఆమోదం వచ్చిన తరువాతే వైద్యం చేస్తారు.

# ఫార్మా రాజధానిగా హైదరాబాద్

## బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ ఎమ్‌డి

**హైదరాబాద్ :**

భారత ఫార్మా రంగ రాజధానిగా హైదరాబాద్ నిలిచిందని ప్రముఖ మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్ సంస్థ బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బిసిజి) ఇండియా ఎమ్‌డి వికాశ్ అగర్వాల్ అన్నారు. హైదరాబాద్‌లో నూతన కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వినియోగదారుల పరిధి పెరుగుతున్న నేపథ్యంలో బిసిజి తన సేవలను పలు నగరాలకు విస్తరిస్తోందని, ముంబై, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై తర్వాత ఇప్పుడు హైదరాబాద్‌లో కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. ఫార్మా ఉత్పత్తులలో మూడింటిలో ఒక వంతు, ఎగుమతులలో ఐదింటిలో ఒక్క వాటా కలిగి ఉందన్నారు. తెలంగాణ జిఎస్‌డిపిలో తయారీ రంగం 19.5 శాతం వాటా కలిగి ఉందన్నారు. ఇది జాతీయ సగటు 17.7 శాతం కంటే ఎక్కువన్నారు.

# నెలఖారు కల్లా దేశ వ్యాప్తంగా బిఎస్‌ఎన్‌ఎల్ 4జి సేవలు

సిఎండి రాబర్ట్ జె రవి వెల్లడి

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ టెలికం కంపెనీ బిఎస్‌ఎన్‌ఎల్ విస్తరణలో దూకుడుగా వ్యవహరిస్తోంది. వినియోగదారులకు మెరుగైన నెట్‌వర్క్ అందించడానికి వేగంగా చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుత సెప్టెంబర్ నెలాఖరు కల్లా దేశ వ్యాప్తంగా 4జిని పూర్తిగా అమలు చేసి, తమ వినియోగదారులందరికీ అప్‌గ్రేడ్ చేసిన నెట్‌వర్క్‌ను అందజేయనున్నామని బిఎస్‌ఎన్‌ఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ రాబర్ట్ జె రవి తెలిపారు. "సెప్టెంబర్ 27న దేశవ్యాప్తంగా 4జి స్వదేశీ సాంకేతికతను ప్రారంభిస్తున్నాము" అని రవి భారత్ డిజిటల్ ఇన్‌ఫ్రా సమ్మిట్ 2025లో వెల్లడించారు. ఆగస్టు 15న ఢిల్లీలో 4జి సేవలను అందుబాటులోకి తెచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సేవల కోసం ఇప్పటివరకు ఒక లక్ష మొబైల్ టవర్లను ఏర్పాటు, అప్‌గ్రేడ్ చేసింది. తన నెట్‌వర్క్ సామర్థ్యాన్ని మరింత పెంచి 5జి సేవలను అందించడానికి రూ.47,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది. బిఎస్‌ఎన్‌ఎల్ 2024 జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో రూ.280 కోట్లు, అక్టోబర్ డిసెంబర్ త్రమైఆసికంలో రూ.280 కోట్ల నికర లాభాలను సాధించింది.

# పని ఎక్కువ.. పైసలు తక్కువ

## పండుగ రోజుల్లో గిగ్ వర్కర్లపై భారం పని గంటల పెంపు

**న్యూఢిల్లీ :**

ఇ-కామర్స్, డెలివరీ వేదికల్లో పని చేసే గిగ్ వర్కర్ల జీవితాలు చాలా దుర్భరంగా ఉన్నాయి. దసరా, దీపావళి పండగల సందర్భంగా ఆన్‌లైన్ విక్రయాలు, సరఫరాలు చాలా పెరిగాయి. ఒకప్పుడు పండుగ రోజుల్లో డెలివరీ వర్కర్లకు తక్కువ గంటల పని, స్థిరమైన ఆదాయాన్ని అందించే అవకాశంగా ఉండేవి. కానీ ఇప్పుడు అవి అత్యంత బిజీగా, ఒత్తిడితో కూడిన పరిస్థితులుగా మారాయి. మూడు సంవత్సరాల క్రితం, డెలివరీ వర్కర్లు ఒక రోజులో సుమారు 20 ఆర్డర్లతో రూ.600-800 సంపాదించగలిగేవారు. ఈ ఏడాది చాలామంది 14-15 గంటలు పనిచేసి, దాదాపు రెట్టింపు ఆర్డర్లను పూర్తి చేసినప్పటికీ, దాదాపు అదే మొత్తాన్ని మాత్రమే సంపాదిస్తున్నారు.దేశంలో 2020-21 నాటికి 77 లక్షల మంది గిగ్ వర్కర్లు పని చేస్తున్నారని నీతి అయోగ్ వెల్లడించింది. ఇది గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25 నాటికి 1.2 కోట్లకు చేరారని అంచనా. 2029-30 నాటికి 2.35 కోట్లకు చేరొచ్చని తెలిపింది.

ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు
ఆర్థిక భద్రత లేకపోవడం ప్రధాన ఆందోళనగా ఉంది.
ప్రావిడెంట్ ఫండ్ వంటి దీర్ఘకాలిక ప్రయోజనాలు లేకపోవడం.
శాశ్వత ఉద్యోగ అవకాశాలు తక్కువ.
రిఫెరల్ బోనసలు, అధిక గంటల వేతనాల్లో అసమానతలు.
పరిమితంగా సెలవులు.

ప్రస్తుత పండుగ సీజన్‌లో వివిధ ప్లాట్‌ఫారమ్‌లు 2.50 లక్షల మంది కంటే ఎక్కువ సీజనల్ వర్కర్లను నియమించుకున్నాయని అంచనా. ఈ సంఖ్య గత సంవత్సరం కంటే 20-25 శాతం ఎక్కువ. కంపెనీలు ఈ పెరుగుదలను సంబరంగా జరుపుకుంటున్నప్పటికీ, వర్కర్లు మాత్రం ఆర్డర్‌కు తగ్గిన చెల్లింపులు లేకపోవడంతో పాటుగా పెరిగిన పని భారాన్ని సతమతవుతోన్నారు. ఉద్యోగ నియామకాలకు కంపెనీలకు సాయం చేసే స్టాఫింగ్ సంస్థల డేటా ప్రకారం.. పండుగ వారాల్లో గిగ్ వర్కర్లు సాధారణ రోజులతో పోలిస్తే 60-80 శాతం ఎక్కువ ఆర్డర్లను డెలివరీ చేస్తారు. మరోవైపు గత సంవత్సరంతో పోలిస్తే ఆర్డర్‌కు చెల్లించే మొత్తం 25 శాతం వరకు తగ్గిందని ఆ రంగంలో పని చేసే వారు గగ్గోలు పెడుతున్నారు. బయట ఉపాది లేక ఈ రంగంపైన ఆధారపడే గిగ్‌వర్కర్లు పెరగడంతో కంపెనీలు అదను చూసి ఆర్డర్‌కు చెల్లించే ర్టేట్లను మరింత తగ్గించాయి.సాధారణ రోజుల్లో గిగ్ వర్కర్లు 12-18 ఆర్డర్లను కలిగి ఉంటే.. పండుగ సీజన్‌లో ఇది 22-32కు చేరిందని అడెకో ఇండియా డైరెక్టర్, జనరల్ స్టాఫింగ్ హెడ్ దీపేష్ గుప్తా తెలిపారు. క్విక్ కామర్స్‌లో ఆర్డర్‌కు చెల్లించే రేట్లు గణనీయంగా తగ్గాయన్నారు. 2024లో రూ.34 నుండి రూ.42 వరకు ఉన్న చెల్లింపులు 2025లో రూ.22-30కి తగ్గాయని గుప్తా తెలిపారు. కొన్ని ప్లాట్‌ఫారమ్‌లు ఒక్కో డెలివరీకి రూ.15-25 మాత్రమే చెల్లిస్తున్నాయన్నారు. పీక్ అవర్స్‌లో రూ.13-15 సర్జ్ బోనస్‌లు అందిస్తున్నాయన్నారు. కానీ భారీ ట్రాఫిక్ కారణంగా వర్కర్లు పూర్తి చేయగల ఆర్డర్ల సంఖ్య తగ్గడంతో ఈ ప్రయోజనాలతో పెద్ద ప్రయోజనం లేదని అంటున్నారు.పని గంటలపై ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని టీమ్‌లీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బాలసుబ్రమణియన్ అనంత నారాయణన్ పేర్కొన్నారు. సాధారణంగా 8-10 గంటలతో పోల్చితే పండుగ సీజన్‌లో షిఫ్ట్‌లు 12-14 గంటలకు పెరిగాయన్నారు. తక్కువ చెల్లింపు, అధిక పని గంటలు గిగ్ వర్కర్లను ఆందోళన గురి చేస్తోన్నాయన్నారు.



అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# వరసగా ఐదోరోజూ నష్టాల్లోనే..

**ముంబయి:**

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఐదోరోజూ గరువారం కూడా నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ 25వేల దిగువకు చేరింది. గురువారం నిఫ్టీ 166.05 పాయింట్ల నష్టంతో 24,890.85 వద్ద ముగిసింది. అలాగే సెన్సెక్స్ ఉదయం 81,574.31 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,715.63) నష్టాల్లో ప్రారంభమైంది. ప్రారంభంలో కాసేపు లాభాల్లోకి వచ్చినా రోజంతా నష్టాల్లోనే కదలాడింది. చివరికి 555.95 పాయింట్ల నష్టంతో 81,159.68 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో బిఇఎల్, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు మినహా మిగిలిన షేర్లు నష్టాలు చవిచూశాయి. ట్రెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, టీసీఎస్, ఏషియన్ పెయింట్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఆసియా మార్కెట్‌ల్లో జపాన్ మినహా మిగిలిన మార్కెట్‌లు నష్టాల్లో ముగిశాయి. యూరోపియన్ మార్కెట్‌లు నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 69 డాలర్లు, బంగారం ఔన్సు 3758 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మదుపర్ల సంపదగా భావించే బిఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.3 లక్షల కోట్లు క్షీణించి రూ.457.4 లక్షల కోట్లకు చేరింది. విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు, హెచ్-1బీ వీసా రుసుము పెంపు, ట్రంప్ సుంకాలు వంటి ఆందోళనల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలూ ప్రభావం చూపాయి.




# స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో సంతాప సభలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షురాలు







జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి గారి సంతాప సభలో జిల్లా కాంగ్రెస్ కమిటీ డి సి సి అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్ గారు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి , స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి గారు, చైర్మన్ జంగా రాఘవరెడ్డి గారితో కలిసి డీసీసీ అధ్యక్షురాలు మరియు జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి గారు మాట్లాడుతూ, నరేందర్ రెడ్డి గారు పార్టీకి చేసిన సేవలు మరువలేనివని, ఆయన ఆకస్మిక మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం ఆయన ఎప్పుడూ కృషి చేస్తూ నాయకులకు, కార్యకర్తలకు మార్గదర్శకంగా నిలిచారని అన్నారు.ఆయన కుటుంబ సభ్యులకు ఆమె తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నరేందర్ రెడ్డి గారికి నివాళులు అర్పించారు.




## గుడ్ ఫ్రైడే ??

యూదు పాలకులచే హింసించబడి, రోమన్ పాలకుడు పొంతి పిలాతు ఆదేశాల మేరకు యేసును సిలువ వేసిన రోజు...గుడ్ ఫ్రైడే
.అనేది ఆయన త్యాగానికి కృతజ్ఞతలు తెలిపే ఆధ్యాత్మిక దినం. యేసు క్రీస్తు సిలువ మరణాన్ని స్మరించుకుంటూ క్రైస్తవులు అత్యంత పవిత్రంగా జరుపుకునే సంతాప దినం ఇది. ఈస్టర్ ఆదివారానికి ముందు వచ్చే శుక్రవారం, మానవాళి పాప పరిహారార్థం యేసు చేసిన త్యాగానికి చిహ్నంగా దీనిని పాటిస్తారు..మీ
దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి మధుసూదన్ రెడ్డీ













దేవరకద్ర నియోజకవర్గం : చిన్న చింతకుంట మండలం దమగ్నాపూర్ గ్రామంలో చాకలి మహేష్ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, అనంతరం అడ్డాకుల మండలం రాచాల గ్రామంలో వాకిటి లక్ష్మయ్య, వాకటి నరసింహులు గార్ల ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ.జి. మధుసూదన్ రెడ్డి గారు.తదనంతరం అడ్డాకుల మండలం పొన్నకల్ గ్రామంలో దోనూర్ రాఘవేందర్ రెడ్డి గారి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జియంఆర్ గారు.
కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా
దేవరకద్ర నియోజకవర్గం.



తుంగతుర్తి నియోజకవర్గం

ఈరోజు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపల్ కేంద్రం లో 6వ వార్డ్ లో వంగల సుగుణమ్మ గారు మరణించగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించి మీ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చిన,

తుంగతుర్తి శాసనసభ్యులు
గౌరవ శ్రీ మందుల సామేలు గారు

# ప్రజలందరికీ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు

కూకట్పల్లి పరిధిలోని కల్వరి టెంపుల్లో నిర్వహించిన గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న





కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ. యువ నాయకుడు శివ మాట్లాడుతూ యేసు క్రీస్తు మనుష్యుల పాప విమోచన కోసం తన ప్రాణాలను అర్పించిన మహత్తర దినంగా గుడ్ ఫ్రైడేను ప్రపంచవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారని ఆయన పేర్కొన్నారు. సమాజంలో పెరుగుతున్న అసూయ, స్వార్థం, ద్వేష భావాలను విడనాడి ప్రేమ, శాంతి, సహనం, పరస్పర గౌరవం వంటి విలువలను అలవరచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.యేసు ప్రభువు సిలువపై చేసిన త్యాగం మనకు మార్గదర్శకమని, మన జీవన విధానంలో మంచి మార్పులకు ఇది ప్రేరణగా నిలవాలని ఆయన అభిలషించారు. ఈ గుడ్ ఫ్రైడే ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, ఆశీర్వాదాలు నింపాలని ఆకాంక్షించారు.

## గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు ??




మనుష్యుల పాప విమోచన కోసం
ప్రభువైన యేసుక్రీస్తు చేసిన మహా త్యాగం
మానవత్వానికి చిరస్థాయిగా మార్గదర్శకం...
త్యాగం, ప్రేమ, క్షమ అనే విలువలతో
సమాజంలో శాంతి, ఐక్యత, న్యాయం నెలకొల్పడం
మన అందరి బాధ్యత.
ఈ పవిత్ర గుడ్ ఫ్రైడే సందర్భంగా
ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో,
ఆశీర్వాదాలతో నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ...
మీకు మీ కుటుంబ సభ్యులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు
మీ
కందుకూరి అనూష కృష్ణ
జ్ఞాన తెలంగాణ
సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి

## నేడు గుడ్ ఫ్రైడే ??

యూదు పాలకులచే హింసించబడి, రోమన్ పాలకుడు పొంతి పిలాతు ఆదేశాల మేరకు యేసును సిలువ వేసిన రోజు...గుడ్ ఫ్రైడే
.అనేది ఆయన త్యాగానికి కృతజ్ఞతలు తెలిపే ఆధ్యాత్మిక దినం. యేసు క్రీస్తు సిలువ మరణాన్ని స్మరించుకుంటూ క్రైస్తవులు అత్యంత పవిత్రంగా జరుపుకునే సంతాప దినం ఇది. ఈస్టర్ ఆదివారానికి ముందు వచ్చే శుక్రవారం, మానవాళి పాప పరిహారార్థం యేసు చేసిన త్యాగానికి చిహ్నంగా దీనిని పాటిస్తారు..
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్



అన్వేషనేత్రం





ఏనకిరేకల్ :-

1). నకిరేకల్ పట్టణానికి చెందిన కప్పల వసంత గారు ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుడంగా వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకొని.,

2).నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని పన్నాలగూడెం కి చెందిన పన్నాల నాగిరెడ్డి గారు అనారోగ్యంతో భాదపడుతు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుడంగా వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్న.,

గౌరవ ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు





నకిరేకల్ నియోజకవర్గం :-

1).చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన మేడబోయిన వెంకటేశ్వర్లు కుమార్తె మొదటి జన్మదిన వేడుకలో పాల్గొన్ని చిన్నారిని దీవించి.,


2).శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన కల్లూరి వీరయ్య కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన.,ప్రజా గాయిని, ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ వేముల పుష్పక్క గారు.



హైదరాబాద్ :-

శంషాబాద్ లో జరిగిన శాలిగౌరారం మండలం ఇటుకులపహడ్ గ్రామానికి చెందిన నల్ల కరుణ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన., గౌరవ ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు

## గుడ్ ఫ్రైడే ఇస్టర్ శుభాకాంక్షలు










నకిరేకల్ నియోజకవర్గం :-

నార్కెట్‌పల్లి మండలం బ్రహ్మణవెల్లంల గ్రామానికి చెందిన పబ్బతిరెడ్డి లక్ష్మమ్మ గారు అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన.,

ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు

వారితో పాటు నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అలుగుబెల్లి రవీందర్ రెడ్డీ నార్కెటపల్లి మండల అధ్యక్షుడు ఉషయ్య ఉన్నారు..




తుంగతుర్తి నియోజకవర్గం

ఈరోజు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపల్ కేంద్రం లో 5వ వార్డ్ లో బొల్లోజు సాయి చారి గారు మరణించగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించి మీ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చిన,

తుంగతుర్తి శాసనసభ్యులు
గౌరవ శ్రీ మందుల సామేలు గారు




# అలుపెరుగని పోరాట యోధుడు ప్రజా నాయకుడు ప్రభుత్వ విప్ నేకెరెకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





మాట్లాడుతూ యేసు క్రీస్తు మనుష్యుల పాప విమోచన కోసం తన ప్రాణాలను అర్పించిన మహత్తర దినంగా గుడ్ ఫ్రైడేను ప్రపంచవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారని ఆయన పేర్కొన్నారు. సమాజంలో పెరుగుతున్న అసూయ, స్వార్థం, ద్వేష భావాలను విడనాడి ప్రేమ, శాంతి, సహనం, పరస్పర గౌరవం వంటి విలువలను అలవరచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.యేసు ప్రభువు సిలువపై చేసిన త్యాగం మనకు మార్గదర్శకమని, మన జీవన విధానంలో మంచి మార్పులకు ఇది ప్రేరణగా నిలవాలని ఆయన ఆకాంక్షిస్తూ .

ఈ గుడ్ ఫ్రైడే ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, ఆశీర్వాదాలు నింపాలని కోరుకుంటూ రాష్ట్ర ప్రజలకు నేకేరెకల్ నియోజకవర్గ ప్రజలకు నల్లగొండ జిల్లా ప్రజలకు అన్ని మతాల గౌరవించే ఆత్మ బంధువు

గుడ్ ఫ్రైడే ఇస్టర్ శుభాకాంక్షలు

## గుడ్ ఫ్రైడే ఇస్టర్ శుభాకాంక్షలు








ఈరోజు తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డ్ వాస్తవ్యులు కీ!శే! రావుల వెంకన్న కుమారుడు రావుల సోమేశ్ గౌడ్ అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు (తొర్రూర్ మాజీ సర్పంచ్) శ్రీమతి శ్రీ పెదగాని కళావతి సోమన్న దంపతులు ఈ కార్యక్రమంలో నాయకులు చీకటి రమేష్, జలగం స్వామి, నిమ్మల వెంకన్న మరియు జలగం వెంకన్న తదితరులు నివాళులర్పించడం జరిగింది.


## దొడ్డి కొమరయ్య జయంతి



ఖమ్మం జిల్లా.. దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాలలు వేసిన ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత.... బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జ్యోతి మేడం గారు సీనియర్ లాయర్ మేకల సుగుణ రావు గారు బీసీ జిల్లా అధ్యక్షులు పెరుగు వెంకటరమణ గారు సీనియర్ నాయకులు యాదాల నాగేశ్వరావు గారు సీనియర్ నాయకులు గంగయ్య యాదవ్ గారు దళిత సీనియర్ నాయకులు రవికుమార్ గారు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుక్కల రాములు మాదిగ జిల్లా నాయకులు పొట్ట పింజర వెంకటరత్నం మాదిగ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది.




రాజన్న మంత్రి పదవికి అర్హులు అయన కులం లేదు మతం లేదు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ఉన్నతమైన ప్రజాదరణ కలిగిన వ్యక్తి అయనకు మంత్రి పదవి 100 పర్సెంట్ ఇవ్వాలని నా అభిలాష రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు




## భూ భారతితో పారదర్శక భూ సేవలు




ఒకే పోర్టల్‌లో సర్వే ం రిజిస్ట్రేషన్ సేవలు
భూదార్ నంబర్, పక్కా మ్యాప్‌తో పారదర్శక సేవలు
రైతులు ఇక ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు
ధరణి సమస్యలకు చెక్... భూములకు పూర్తి భద్రత
శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు
రెవెన్యూ శాఖ మంత్రివర్యులు

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం



**వరంగల్**

ఈ రోజు 23వ డివిజన్ కొత్తవాడ లోని మార్కండేయ దేవాలయ ఆర్చి ప్రక్కన రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ వారు ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారికి శాలువాతో స్వాగతం పలుకుతున్న 23 వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ లీడర్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ 23వ డివిజన్ కంటెస్టింగ్ కార్పొరేటర్ మంత్రి కమలాకర్ నేత

జై కొండా
జై కాంగ్రెస్
కొండా మా అండ
కొండా దంపతుల నాయకత్వం వర్ధిల్లాలి



నకిరేకల్ పట్టణానికి చెందిన మాదగోని శివ కుమార్తె మొదటి జన్మదిన వేడుకలో పాల్గొన్ని చిన్నారిని దీవించిన., ప్రజా గాయిని, ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ వేముల పుష్పక్క గారు



టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు ఘన స్వాగతం పలికిన అజ్మీరా శ్యామ్ నాయక్ గారు

ఆసిఫాబాద్:

ఈ రోజు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ట్రూజజ) రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారికి మరియు రాష్ట్ర పరిశీలకులు సచిన్ రావత్ గారికి ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ గారు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్యామ్ నాయక్ గారు వారిని శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు.

# ఎంచిర్యాల జిల్లా స్థాయి కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం.









**మంచిర్యాల జిల్లా:**

క్యాతనపల్లి వీచీ= గార్డెన్ లో మంచిర్యాల జిల్లా స్థాయి కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం.ముఖ్యతిథులుగా హాజరైన ట్రూజజ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కార్మిక మైనింగ్ ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి,జిల్లా ఇంచార్జ్.మంత్రి జూపల్లి కృష్ణారావు..పాల్గొన్న చా×జజ సెక్రటరీ సచిన్ సావాద్,మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,ఎమ్మెల్సీ దండే విఠల్,మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ రెడ్డి తోపాటు నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేపించిన మహేష్ గౌడ్.

మంత్రి వివేక్ సర్ కామెంట్స్

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలి.కాంగ్రెస్ పార్టీలో సీనియార్టీ ప్రతిపాదికనే పదవులు ఇస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసే వ్యక్తులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది.అన్ని పార్టీల్లో గ్రూప్ రాజకీయాలు ఉంటాయి.అవి అన్ని పక్కన పెట్టీ పార్టీ కోసం పని చేయాలి.బిఆర్ఎస్ పార్టీ పది ఏండ్లు చేసిన అరాచకాలు కాంగ్రెస్ పార్టీ ఎత్తి చూపింది.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రతి పక్షాలు చేస్తున్న ఆరోపణల ను తిప్పి కొట్టాలి.

గత పది ఏండ్ల బి ఆర్ ఎస్ పాలన లో రాష్ట్రం అప్పుల కుప్పగా మార్చింది.కాళేశ్వరం ప్రాజెక్ట్,మిషన్ భగీరథ పథకాల్లో భారీ స్కాం జరిగింది. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి అప్పుల రాష్ట్రం గా మార్చింది.ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణ రావు కామెంట్స్ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నాం.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కూడా సంక్షమ పథకాలు అమలు చేస్తుంది.గత ప్రభుత్వం లో చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం.గత ప్రభుత్వం లో జరిగిన అన్యాయలను వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలి.రాహుల్ గాంధీ సోనియాగాంధీ ఫ్యామిలీ త్యాగాల పార్టీ.కాంగ్రెస్ పార్టీ కోసం ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ ప్రాణాలు అర్పించారు.ప్రధాన మంత్రి పదవి కూడా చేపట్టలేదు.పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు రావాలి..పార్టీ గుర్తింపు ఇస్తుంది.పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలి.పిసిసి ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ కామెంట్స్బిఆర్ఎస్ నిర్బంధ పాలనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు చాలా ఇబ్బందులు పడ్డారు.అక్రమ కేసులు అనుభవించారు.కార్యక్తల వల్లే ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చింది.దేశం లో కాంగ్రెస్ పార్టీకి గొప్ప చరిత్ర ఉంది. 65 ఏండ్ల పాలన లో చేయలేని అప్పులు బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసింది.కేసీఆర్ హయాంలో 8 లక్షల అప్పులు దాటింది.అప్పుల కు వడ్డీలు కడుతూనే సంక్షమ పథకాలు అందిస్తున్నాం.గత ప్రభుత్వంలో బియ్యం అక్రమ స్మగ్లింగ్ నడిచింది.బిఆర్ఎస్ వేల కోట్ల రూపాయలు అక్రమంగా సమాధించారు.శ్రీ రామ చంద్రుడు బీజేపీ జాగీరా.మతాల పేరిట రాజకీయాలు చేస్తుంది.బీజేపీ ప్రభుత్వం రెండు కోట్లా ఉద్యోగాలు ఇస్తానని మోసం చేసింది బిజెపీ ప్రభుత్వం. బీద ప్రజల సంక్షమం కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుంది.దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ బిజెపి ప్రభుత్వం ఎందుకు చేయడం లేదు.దోసుకున్న సొత్తులో కేసీఆర్ ఫ్యామిలీ లో తగాదాలు జరుగుతున్నాయి.కుల మతాలను రెచ్చగొట్టే బిజెపి పార్టీకి తెలంగాణ లో అవకాశం లేదు.ఇప్పుడిప్పుడే ప్రభుత్వాన్ని రిపేర్ చేస్తున్నాం.. త్వరలో ప్రభుత్వాన్ని గాడిలో పెడతాంసీఎం రేవంత్ రెడ్డి ఆలోచన విదేశీ పెట్టుబడులు వస్తున్నాయి.





RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## ఆట



# రిటైర్‌మెంట్‌పై ఊహాగానాలకు మహ్మద్ షమీ చెక్

సీనియర్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీకి టీమిండియాలోకి దారులన్నీ దాదాపు క్లోజ్ అయిన విషయం తెలిసిందే. వయసు ప్రభావం, ఫిట్‌నెస్ సమస్యలను కారణంగా చూపుతూ.. సెలెక్షన్ కమిటీ షమీ పేరును పరిగణలోకి తీసుకోవట్లేదు. దీంతో దేశవాళీలో సత్తా చాటుతున్నా.. షమీకి మాత్రం పిలుపురావడం లేదు. గతంలో టెస్టులు, వన్డేలు, టీ20 ఇలా మూడు ఫార్మాట్లలోనూ అదరగొట్టిన షమీని మళ్లీ టీమ్‌లోకి తీసుకోవాలని.. అతని అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని మాజీలు కూడా సూచించారు. షమీ తన చివరి వన్డే.. 2025 మార్చి 9న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఆడాడు. చివరి టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ను 2025 ఫిబ్రవరి 2న ముంబైలో ఇంగ్లాండ్‌పై ఆడాడు. ఇక టెస్టు క్రికెట్ ఆడి మూడేళ్లకుపైనే అయింది. ఈ నేపథ్యంలోనే షమీ రిటైర్‌మెంట్ విషయంపై క్లారిటీ ఇచ్చేశాడు.'ది శుభంకర్ మిశ్రా షో' మహ్మద్ షమీ మాట్లాడుతూ.. తాను అలసిపోయినప్పుడు క్రికెట్ వీడ్కోలు పలుకుతానని.. ప్రస్తుతానికి రిటైర్‌మెంట్ గురించి ఆలోచించడం లేదని స్పష్టం చేశాడు. రిటైర్‌మెంట్ ఆలోచన మనల్ని మరింత వెనక్కి లాగుతుందని.. ఆ ఆలోచన వస్తే అప్పటికే అలసిపోయారని అర్థమన్నారు. ఏ రోజు ఉదయాన్ని తాను నిద్రలేచిన తరువాత విసుగు పుడుతుందో.. అదే రోజు ఆటకు గుడ్ బై చెబుతానని అన్నాడు. బద్ధకం వచ్చినా.. విసుగు పుట్టినా.. అలసిపోయినా రిటైర్‌మెంట్ ప్రకటిస్తానని వెల్లడించాడు. ప్రస్తుతం తనకు బద్ధకం లేదని.. ఆటను ఆస్వాదిస్తున్నానని చెప్పుకొచ్చాడు షమీ. ఒక బౌలర్‌గా తాను వందశాతం తన బాధ్యతలు నెరవేరుస్తానని.. తనపై ఉంచిన అంచనాలకు అనుగుణంగా రాణిస్తానని అన్నాడు. గత సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడిన షమీ.. ఈసారి లక్నో సూపర్ జెయింట్స్ టీమ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. షమీపై ా=ఎ టీమ్ భారీ అంచనాలు పెట్టుకోగా.. ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. ఐపీఎల్ మినీ వేలానికి ముందు గుజరాత్ టైటాన్స్ టీమ్‌తో ట్రేడ్ డీల్ చేసుకుంది. లక్నో తరఫున దుమ్ములేపి.. టీమిండియా జెర్సీలో షమీని మళ్లీ చూడాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# కావ్య మారన్‌కు పోటీగా అనన్యా బిర్లా



ఐపీఎల్ అంటే కేవలం సిక్సర్లు, ఫోర్ల వర్షమే కాదు.. గ్లామర్ హంగామా కూడా. ప్రతి సీజన్‌లో మైదానంలో ఆటగాళ్లు ఎంతగా అలరిస్తారో, గ్యాలరీలో ఉండే ఫ్రాంచైజీ ఓనర్లు అంతకంటే ఎక్కువ క్రేజ్ సంపాదించుకుంటారు. ఇప్పటివరకు ఐపీఎల్ అనగానే అందరికీ గుర్తొచ్చేది సన్‌రైజర్స్ హైదరాబాద్ సీఈఓ కావ్య మారన్. ఆమె ఇచ్చే ఎక్స్‌ప్రెషన్స్‌కు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అయితే 2026 సీజన్‌లో ఈ బ్యూటీ వార్ సరికొత్త మలుపు తిరిగింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టును ఆదిత్య బిర్లా గ్రూప్ కళ్లు చెదిరే ధరకు దక్కించుకోవడంతో, ఆ జట్టు ముఖచిత్రంగా అనన్యా బిర్లా ఎంట్రీ ఇచ్చారు. ప్రముఖ పారిశ్రామికవేత్త కుమార మంగళం బిర్లా కుమార్తె అనన్యా బిర్లా ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్‌లో చేరడం లీగ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఆదిత్య బిర్లా గ్రూప్ ఏకంగా రూ. 16,706 కోట్లతో ఈ జట్టును దక్కించుకోవడంతో అనన్య ఇప్పుడు ఆర్‌సీబీకి ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ఆమె రాకతో సోషల్ మీడియాలో అనన్య ఫాలోవర్ల సంఖ్య ఒక్కసారిగా 4 లక్షల నుంచి 2 మిలియన్లకు పైగా పెరిగిపోయింది. నెటిజన్లు ఆమెను 'నేషనల్ క్రష్' అని, ఆర్‌సీబీకి దొరికిన 'లక్కీ చార్మ్' అని కొనియాడుతున్నారు. ఆమె ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి.మరోవైపు సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య మారన్ క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. గత కొన్నేళ్లుగా ఐపీఎల్‌లో మోస్ట్ పాపులర్ లేడీ ఓనర్‌గా ఆమె కొనసాగుతున్నారు. వేలంలో ఆమె చేసే హడావుడి, గ్రౌండ్‌లో టీమ్ గెలిచినప్పుడు ఇచ్చే చిరునవ్వుకు ఫిదా కాని వారుండరు. ఇప్పుడు అనన్యా బిర్లా గట్టి పోటీ ఇస్తున్నా, సన్‌రైజర్స్ ఫ్యాన్స్ మాత్రం "ఎవరు వచ్చినా కావ్య మారన్ స్థానం వేరు" అంటూ సోషల్ మీడియాలో గట్టిగా వాదిస్తున్నారు. కావ్యానే ఐపీఎల్ రియల్ క్వీన్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మార్చి 28న జరిగిన ఆర్‌సీబీ వర్సెస్ ఎస్ఆర్‌హెచ్ ఓపెనింగ్ మ్యాచ్‌లో ఆట కంటే కూడా అనన్య, కావ్యల మీదనే కెమెరాలు ఎక్కువగా ఫోకస్ చేశాయి. దీంతో ఎక్స్ (ట్విట్టర్), ఇన్‌స్టాగ్రామ్‌లో వీరిద్దరిపై మీమ్స్, ఎడిట్స్ వైరల్ అవుతున్నాయి. "ఐపీఎల్ డాటర్స్" అలాగే "ఎవరి వైపు ఎక్కువ కెమెరాలు తిరుగుతాయి?" అనే హ్యాష్ ట్యాగ్‌లు ట్రెండ్ అవుతున్నాయి. అనన్యను 'న్యూ కావ్య మారన్' అని కొందరు అంటుంటే, ఎస్ఆర్‌హెచ్ ఫ్యాన్స్ మాత్రం కావ్యానే సీనియర్ అని, ఆమె ఇన్వాల్వ్‌మెంట్ వేరని వెనకేసుకొస్తున్నారు.అనన్యా బిర్లా ఫ్యామిలీ సపోర్ట్ వల్ల హైలెట్ అయిన అమ్మాయి కాదు. ఆమె కూడా తనకంటూ ఒక ప్రత్యేకమైన క్రేజ్ అందుకుంటున్నారు. వ్యాపారవేత్త అలాగే ఇంటర్నేషనల్ పాప్ సింగర్ కూడా. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో చదువుకున్న ఆమె, 17 ఏళ్ల వయసులోనే 'స్వతంత్ర మైక్రోఫిన్' సంస్థను స్థాపించి సక్సెస్ అయ్యారు. సంగీత రంగంలో కూడా ఆమెకు గొప్ప పేరుంది. ఆమె పాడిన ఇంగ్లీష్ సాంగ్స్ ప్లాటినం సర్టిఫికేషన్ కూడా పొందాయి. ఇప్పుడు క్రికెట్ రంగంలోకి అడుగుపెట్టడం ఆమె కెరీర్‌లో మరో పెద్ద మలుపు.డబ్బు పరంగా చూస్తే అనన్యా బిర్లా, కావ్య మారన్ కంటే చాలా ముందున్నారు. బిర్లా కుటుంబానికి సుమారు 19.1 బిలియన్ డాలర్ల ఆస్తులు ఉంటే, మారన్ కుటుంబానికి 2.57 బిలియన్ డాలర్ల ఆస్తులు ఉన్నాయి. వ్యక్తిగత ఆస్తుల పరంగా కూడా అనన్యదే పైచేయి. అయితే ఐపీఎల్ మేనేజ్‌మెంట్ క్రికెట్ ఆపరేషన్స్‌లో కావ్యకు ఎక్కువ అనుభవం ఉంది. సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ వంటి ఇతర దేశాల లీగ్ జట్లను కూడా ఆమె విజయవంతంగా నడిపిస్తున్నారు. ఇప్పుడు అనన్య కూడా అదే స్థాయిలో ఆర్‌సీబీని నడిపిస్తారో లేదో చూడాలి. గతంలో ఐపీఎల్ అనగానే నీతా అంబానీ, ప్రీతి జింటా, జూహీ చావ్లా పేర్లు వినిపించేవి. వారి నాయకత్వంలో ఆయా జట్లు ఎన్నో విజయాలు సాధించాయి. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. యువతరం ప్రతినిధులుగా కావ్య మారన్, అనన్యా బిర్లా సోషల్ మీడియాలో ఎక్కువగా వైరల్ అవుతున్నారు. వీరు కేవలం ఓనర్లుగానే కాకుండా, సోషల్ మీడియా ఐకాన్స్‌గా మారిపోయారు. గ్లామర్ బిజినెస్ వ్యూహాలను కలగలిపి ఐపీఎల్‌ను మరో స్థాయికి తీసుకెళ్తున్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA



# రామాయణ టీజర్ 2న విడుదల

బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ ప్రధాన పాత్రలో ప్రముఖ దర్శకుడు నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణ'. దాదాపు రూ.3000 కోట్ల బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రం దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ఈ సినిమా టీజర్‌కు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ క్లియరెన్స్ ఇచ్చింది. ఈ చిత్రం నుంచి 'రామ' పేరుతో రాబోతున్న ఈ టీజర్ విడుదలకు ముందు సెన్సార్ బోర్డు నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో ఏప్రిల్ 2న టీజర్ విడుదల చేయడానికి మార్గం సుగమమైంది. దీనితో పాటు ఈ టీజర్ నిడివికి సంబంధించిన వివరాలు కూడా వెల్లడయ్యాయి. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, 'రామ' టీజర్ రన్‌టైమ్ 2 నిమిషాల 38 సెకన్లుగా ఉంది. ఈ టీజర్‌కు సెన్సార్ బోర్డు యూనివర్సల్ రేటింగ్ ఇచ్చింది, దీంతో ఈ టీజర్‌ను అన్ని వయసుల వారు థియేటర్‌లలో వీక్షించవచ్చు. ఇప్పటివరకు చిత్రబృందం కేవలం టైటిల్ వీడియోతో పాటు 3 నిమిషాల 3 సెకన్ల నిడివి గల 'రామాయణ: ది ఇంట్రడక్షన్' అనే క్లిప్‌ను మాత్రమే పంచుకుంది. భారీ వీఎఫ్ఎక్స్ హంగులతో కూడిన ఆ వీడియోలో శ్రీరాముడిగా రణబీర్ కపూర్, రావణుడిగా కన్నడ స్టార్ యష్ లుక్‌లకు సంబంధించిన ఫస్ట్ లుక్‌లను చూపించారు.అయితే ఇప్పుడు రాబోతున్న టీజర్ ఎలా ఉండబోతుందని అందరూ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఈ దృశ్యకావ్యం 2026 నవంబర్‌లో దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.






# విమర్శలను పట్టించుకోవడం మానేశా

తాను ఏం చేసినా కొందరు విమర్శిస్తూనే ఉన్నారని, అందుకే అలాంటివారిని పట్టించుకోవడం మానేసినట్లు నిర్మాత నిహారిక చెప్పారు. ఆమె సొంత బ్యానర్‌పై వస్తోన్న చిత్రం 'రాకాస' సంగీత్ శోభన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు మానస శర్మ దర్శకురాలు. ఈ మూవీ ఏప్రిల్ 3న విడుదల కానుంది. ఈ సందర్భంగా టీమ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. అందులో నిహారిక మాట్లాడుతూ.. నిర్మాతగా కెరీర్ ప్రారంభించగానే ఎన్నో విమర్శలు ఎదురయ్యాయని అన్నారు. కమిటీ కుర్రోళ్లుతో 11 మంది కొత్త వాళ్లను పరిచయం చేశాను. అప్పుడు చాలామంది కామెంట్స్ చేశారు. ఎందుకు చేస్తున్నావు ఇదంతా.. తెలిసిన వాళ్లతో సినిమాలు చేయచ్చు కదా అన్నారు. ఇప్పుడు 'రాకాస' చేస్తుంటే 'కమిటీ కుర్రోళ్లు' లాంటి కథలు చేయచ్చు కదా.. ఇలాంటి వీఎఫ్ఎక్స్‌లు ఎందుకు అన్నారు. చిన్నచిన్న వాళ్లతో సినిమాలు చేయచ్చు కదా అని మరికొందరు అన్నారు. నేనేం చేసినా మాటలు అనేవాళ్లు అంటూనే ఉన్నారు. అందుకే నేను చేయాలనుకున్నది చేస్తూనే ఉంటాను. నిర్మాతగా ప్రతి సినిమా నుంచి నేర్చుకుంటూనే ఉన్నాను. కొణిదెల కుటుంబం నాకు ఎంత ముఖ్యమో నా బ్యానర్ పింక్ ఎలిఫెంట్ ఫ్యామిలీ కూడా అంతే ముఖ్యం అని నిహారిక అన్నారు.

# ఓటీటీలోకి రాధిక తాయ్ కిళవి మూవీ

సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్ ప్రధాన పాత్రలో నటించి, సంచలన విజయం సాధించిన తమిళ చిత్రం 'తాయ్ కిళవి'. ఈ చిత్రం తాజాగా డిజిటల్ ప్రియులను అలరించేందుకు సిద్ధమైంది. కేవలం రూ.9 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిన్న సినిమా బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ.75 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ ఖరారైంది. ఏప్రిల్ 10 నుంచి ఈ చిత్రం 'జియో హాట్‌స్టార్' తో పాటు సింప్లీ సౌత్ అనే ఓటీటీలో ఒకేసారి స్ట్రీమింగ్ కాబోతున్నాయి. తమిళంతో పాటు తెలుగులోనూ ఈ చిత్రం డిజిటల్ ప్రేక్షకులకు అందుబాటులోకి రాబోతుంది. శివకుమార్ మురుగేశన్ దర్శకత్వం వహించిన ఈ కామెడీ డ్రామాను ప్రముఖ తమిళ హీరో శివకార్తికేయన్ తన సొంత నిర్మాణ సంస్థ 'శివకార్తికేయన్ ప్రొడక్షన్స్' పతాకంపై నిర్మించారు. 63 ఏళ్ల వయసులో రాధిక దాదాపు 5 గంటల పాటు ప్రోస్థటిక్ మేకప్ వేసుకుని మరీ పవునుత్తాయి అనే వృద్ధురాలి పాత్రలో అద్భుతమైన నటనను కనబరిచారు. ఈ సినిమా కథవిషయానికి వస్తే.. పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈ కథలో పవునుత్తాయి (రాధికా శరత్‌కుమార్) ఒక కఠినమైన వడ్డీ వ్యాపారి. అయితే ఊహించని విధంగా ఆమె పక్షవాతానికి గురై మంచాన పడుతుంది. ఆమె వద్ద 160 తులాల బంగారం ఉందనే వార్త తెలుసుకున్న ఆమె ముగ్గురు కొడుకులు వేర్వేరు ప్రాంతాల నుంచి హుటాహుటిన ఊరికి చేరుకుంటారు. ఆ బంగారాన్ని దక్కించుకోవడానికి వారు చేసిన ప్రయత్నాలు, వాటి వల్ల వచ్చే కామెడీ మరియు ఎమోషన్స్‌తో ఈ సినిమా సాగుతుంది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434